

# శ్రీ కృష్ణ పూజా విధానం మరియు రుక్మిణీ కళ్యాణం

Download Nithra Calendar Click Here
http://bit.ly/ntecpdf








| విషయసూచిక | పేజి నెంబరు |
|---|---|
| శ్రీ కృష్ణుడు | 04 |
| శ్రీ కృష్ణ జననం | 14 |
| కృష్ణాష్టమి | 38 |
| శ్రీ కృష్ణాష్టకం | 60 |
| శ్రీ బాలకృష్ణాష్టకం | 62 |
| మధురాష్టకం | 65 |
| శ్రీ కృష్ణాష్టోత్తరశతనామ స్తోత్రం | 69 |
| శ్రీ కృష్ణ అష్టోత్తర శతనామవళి | 76 |
| శ్రీ కృష్ణ సహస్రనామ స్తోత్రం | 83 |
| రుక్మిణీ కళ్యాణం | 122 |
| శ్రీ కృష్ణ మంగళ హారతి | 189 |


నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# విన్నపము

నిత్ర పబ్లికేషన్స్ తరఫున మేము భక్తి, ఆంగ్ల పరిజ్ఞానం, విద్యా రంగం.. ఇలా అనేక రకములైన పుస్తకములను పి.డి.ఎఫ్. రూపంలో పాఠకులకు సరసమైన ధరలలో అందించుచున్నాము.

కానీ కొందరు పాఠకులు తాము కొనుగోలు చేసిన పి.డి.ఎఫ్. రూపంలో ఉన్న పుస్తకాలను వాట్సాప్ మొదలైన గ్రూపులలో షేర్ చేయుచున్నారు. ఈ విధంగా షేర్ చేయబడిన పి.డి.ఎఫ్. పుస్తకము కొద్ది గంటలలోనే అన్ని గ్రూపులలోకి చేరుచున్నది. దీనివలన మా పి.డి.ఎఫ్. స్టోర్‌లో ఆ పుస్తకము అమ్మకం విషయంలో తీవ్ర ప్రభావమును చూపుచున్నది.

మేము పుస్తకాల రూపకల్పనకు అత్యంత వ్యయ ప్రయాసలకు ఓర్చి విషయసేకరణకు అనేక గ్రంథములను, అంతర్జాలము శోధించి చేసిన ప్రయత్నములు ఈ విధముగా వ్యర్థమగుచున్నవి. కావున పి.డి.ఎఫ్. పుస్తకములు కొనుగోలు చేసిన పాఠకులు దయచేసి గ్రూపులలో షేర్ చేయవద్దని మా మనవి. ధన్యవాదములతో....

**- నిత్ర యాజమాన్యము**



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్ ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును. యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.




**వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ,**

**నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా**



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఓం శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః






నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# శ్రీ కృష్ణుడు

శ్రీకృష్ణుడు, హిందూమతంలో అర్చింపబడే ఒక దేవుడు. విష్ణువు పది అవతారాలలో ఎనిమిదవ అవతారము. హిందూ పురాణాలలోను, తాత్త్విక గ్రంథాలలోను, జన బాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, ఆచార పూజా సంప్రదాయాలలోను కృష్ణుని అనేక విధాలుగా భావిస్తుంటారు, చిత్రీకరిస్తుంటారు. చిలిపి బాలుని గాను, పశువుల కాపరి గాను, రాధా గోపికా మనోహరుని గాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువు గాను, గోపికల మనసు దోచుకున్నవాడి గాను యాదవరాజు గాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతి గాను, భగవద్గీతా ప్రబోధకుని గాను, తత్త్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజ నీతిజ్ఞుని గాను ఇలా బహు విధాలుగా శ్రీకృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం చిత్రీకరింపబడినాయి. మహాభారతం, హరివంశం, భాగవతం,



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

విష్ణుపురాణం - ఈ గ్రంథాలు కృష్ణుని జీవితాన్ని, తత్త్వాన్ని తెలిసికోవడానికి హిందువులకు ముఖ్యమైన ధార్మిక గ్రంథాలు.

హిందూమతంలో, ప్రత్యేకించి వైష్ణవులలో కృష్ణుని పూజ దేశమంతటా చాలా ముఖ్యమైనది. మథురలో బాలకృష్ణునిగా, పూరీలో జగన్నాథునిగా, మహారాష్ట్రలో విఠోబాగా, రాజస్థాన్‌లో శ్రీనాధ్‌జీగా, తిరుమలలో వేంకటేశ్వరునిగా, ఉడిపిలో కృష్ణునిగా, గురువాయూరులో గురువాయూరప్ప గా కృష్ణుని పూజిస్తారు. ఇంతే కాకుండా విష్ణువు ఆలయాలన్ని కృష్ణుని ఆలయాలే అనవచ్చును. ఇందుకు అనుగుణంగా దేశంలో వివిధ ప్రాంతాలలోను, వర్గాలలోను అనేక సంప్రదాయాలు నెలకొన్నాయి. వీటిలో ప్రధానమైన భావం:

శ్రీమహా విష్ణువు తన సృష్టి లోని జీవులకు బాధలు హెచ్చినప్పుడు, లోకంలో పాపం హద్దు మీరినప్పుడు, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడం కోసం జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తూ ఉంటాడు. ఈవిధంగా అవతరించడాన్ని లీలావతారం



నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలచినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

అంటారు. ఇలాంటి లీలావతారాలు, భాగవతం ప్రకారం, భగవంతునికి ఇరువై రెండు (౨౨) ఉన్నాయి. శ్రీమహావిష్ణువు లీలావతారాలలో ఇరువదవ అవతారం శ్రీకృష్ణావతారం. ఈ లీలావతారాలు ఇరవైరెండింటి లోనూ ముఖ్యమైనవి పది ఉన్నాయి.





నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఈ పదింటిని దశావతారాలు అంటారు. దశావతారాలలో శ్రీకృష్ణావతారం కొన్నిచోట్ల చెప్పబడుతుంది. కొన్నిచోట్ల చెప్పారు. ("రామోరామశ్చరామశ్చ"). యుగాలలో రెండవదయిన త్రేతా యుగంలో శ్రీరాముని లోక కళ్యాణ కారకునిగ రావణాది రాక్షస శిక్షకుడిగ కీర్తించబడుతున్నాడు. నారాయణుడు ఆ తర్వాతదయిన ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడిగా అవతరించాడు. శ్రీకృష్ణుడు నారాయణుడి అవతారాల్లో పరిపూర్ణావతారం గా కొలవ బడుతున్నాడు. గీతోపదేశం ద్వారా అర్జునుడికి సత్యదర్శనం చేసి, కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని ముందుకు నడిపించాడు. ఆ విధంగా భగవద్గీతను లోకానికి ఉపదేశించి శ్రీకృష్ణుడు జగద్గురువు అయ్యాడు.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్ ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును. యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.





నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

"కృష్ణ" అనగా నలుపు అని అర్ధం. కృష్ణుడు నల్లని రంగు కలవాడని ఐతిహ్యం. ఇంకా ఈ పేరుకు అనేక వివరణలున్నాయి. మహాభారతం ఉద్యోగపర్వం ప్రకారం 'కృష్' అనగా దున్నుట (నాగలి మొన నల్లగా ఉంటుంది గనుక ఈ పేరు వచ్చింది). భూమిని దున్ని సస్యశ్యామలం చేసేవాడు కృష్ణుడు (వ్యవసాయానికి ప్రాముఖ్యతను తెలిపే పేరు). వల్లభ సాంప్రదాయం బ్రహ్మ సంబంధ మంత్రం ప్రకారం పాపాలను నాశనం చేసే మంత్రం "కృష్ణ". చైతన్య చరితామృతంలో చెప్పిన అర్థం ప్రకారం మహాభారత వాక్యం ఆకర్షించేవాడు కృష్ణుడు. భాగవతం ఆత్మారామ శ్లోకం లో కూడా ఈ భావం చెప్పబడింది. విష్ణు సహస్ర నామం 57వ పేరుగా వచ్చిన "కృష్ణ" అనగా సచ్చిదానంద స్వరూపమును సూచించునది అని ఆదిశంకరాచార్యుడు వివరించాడు. ఇంకా కృష్ణునికి గోవిందుడు, గోపాలుడు, వాసుదేవుడు వంటి అనేక నామాలున్నాయి. జగన్నాథుడు, విఠోబా వంటి పేర్లు కొన్ని ప్రాంతాలలో లేదా సంప్రదాయాలలో ప్రాచుర్యం కలిగి ఉన్నాయి.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

విష్ణు సహస్ర నామ స్తోత్రంలో "కృష్ణ" అనే నామం రెండు సార్లు వస్తుంది  అగ్రాహ్యః శాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్దనః  వేధాః స్వాంగో జితః కృష్ణో దృఢః సంకర్షణోచ్యుతః - ఈ రెండు సందర్భాలలోను వివిధ వ్యాఖ్యానకర్తలు వివిధ భావాలను తెలిపారు. అవి క్లుప్తంగా క్రింద ఇవ్వబడినాయి

సృష్ట్యాది లీలావిలాసముల ద్వారా సచ్చిదానంద క్రీడలో వినోదించువాడు.

నల్లని వర్ణము కలవాడు. నీలమేఘ శ్యాముడు.

తన అనంత కళ్యాణ గుణములతో భక్తులను ఆకర్షించువాడు.

నాగలివలె భూమిని దున్ని జీవ సమృద్ధి కలిగించువాడు.

కృష్ణద్వైపాయనుడైన వేదవ్యాసుడు.

వ్యాసునిగా వేదములను విభజించి భక్తులకు మనో వ్యవసాయము కలిగించి జ్ఞానమును పండించువాడు.



నిత్య తెలుగు క్యాలెండర్ ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును. యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

కాన రాని, తెలియ రాని, అందజాలని వాడు. సంపూర్ణ భక్తికి మాత్రమే లభ్యమయ్యేవాడు.

అనేక దేవాలయాల విగ్రహాలలోను, ఇతర శిల్పాలలోను, చిత్రాలలోను, ప్రార్థనలలోను, కావ్యాలలోను, సాహిత్యంలోను, పురాణాలలోను, సినిమాలలోను కృష్ణుని రూప స్వభావాల చిత్రణ ఉంది. ఉదాహరణగా "కృష్ణాష్టకం" అనే ప్రార్థనలో కృష్ణుని వర్ణించిన విధానం - దేవకీవసుదేవుల నందనుడు, కంసచాణూర మర్దనుడు, నల్లని మేనికాంతి (అతసీపుష్ప సంకాశం) కలవాడు, నెమలి పింఛము, వివిధ ఆభరణములు, మందారమాల, పీతాంబరములు, తులసి మాలలు ధరించినవాడు, మెలి దిరిగిన ముంగురులు కల వాడు, రుక్మిణీ సత్యభామాది భామలతో విహరించువాడు, గోపికల కుచముల కుంకుమ అంటిన వక్షస్థలము, శ్రీవత్స చిహ్నము కలవాడు, వనమాల, శంఖచక్రములు ధరించినవాడు.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలిసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

తెలుగునాట పోతన శ్రీమదాంధ్ర భాగవతం అత్యంత ప్రాచుర్యం కలిగిన గ్రంథం. ఇందులో కృష్ణుని రూప స్వభావ వర్ణన అనేక పద్యాలలో ఉంది. పోతన వాడిన కొన్ని వర్ణనలు – నల్లనివాడు, పద్మ నయనమ్ములవాడు, నవ్వు రాజిల్లెడు మోమువాడు, మౌళి పరిసర్పిత పింఛమువాడు, సుధారసమ్ము పైజల్లెడువాడు, యదుభూషణుడు, నర (అర్జునుని) సఖుడు, శృంగార రత్నాకరుడు, లోకద్రోహి నరేంద్ర వంశదాహకుడు, లోకేశ్వరుడు, నిర్వాణ సంధాయకుడు, భక్తవత్సలుడు, బ్రాహ్మణ్యుండు, గోవిందుడు, – పాండవులకు సఖుడు, సారథి, సచివుడు, నెయ్యము, వియ్యము, విభుడు, గురువు, దేవుడు – ఇలా లెక్కలేనన్ని వర్ణనలున్నాయి.

అన్నమయ్య చెప్పిన కొన్ని వర్ణనలు – ముద్దుగారే యశోద ముంగిట ముత్యము, కాళింది పడగలపైని కప్పిన పుష్యరాగము, రతికేళి రుక్మిణికి రంగు మోవి పగడము



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

వివిధ గ్రంథాలలో శ్రీకృష్ణుని జీవిత వృత్తాంతం ఉంది. వాటిలో భాగవతంలో ఉన్న కథాక్రమం ప్రజలకు సుపరిచితమైనది. ఇందులో నవమ స్కంధములో వసుదేవుని వంశ క్రమం ఉంది. తరువాత దశమ స్కంధము, ఏకాదశ స్కంధములలో కృష్ణుని జీవిత వృత్తాంతము ఉంది. లాక్షా గృహ దహనానంతరం కృష్ణ ప్రవేశం అవుతుంది. అక్కడి నుండి కురుక్షేత్ర సంగ్రామం చివరి వరకు కృష్ణుని కథ పాండవుల కథకు సమాంతరంగా నడుస్తుంది. మహాభారతం చివరి లో కృష్ణుని నిర్యాణం ఉంది. భాగవతం కథారంభంలోనే కృష్ణుని నిర్యాణం చెప్పబడింది. వీటిలో నుండి సంగ్రహింపబడిన కృష్ణుని కథ క్రింద ఇవ్వబడింది.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## శ్రీ కృష్ణుని జననం

లోకంలో అధర్మం ప్రబలినందున భూదేవి, బ్రహ్మదేవుల ప్రార్థన మేరకు భగవంతుడు దేవకీ వసుదేవులకు జన్మింపదలిచాడు.

మధురా నగరాన్ని యాదవ క్షత్రియ వంశంకి చెందిన శూరసేన మహారాజు పరిపాలిస్తుండేవాడు. ఆయనకు వసుదేవుడు అనే కుమారుడు ఉండేవాడు. వసుదేవుని కి ఉగ్రసేన మహారాజు కుమార్తె దేవకిని ఇచ్చి వివాహం చేస్తారు. చెల్లెలు అంటే ఎంతో ప్రేమ కల కంసుడు ఆమెను అత్తవారి ఇంటికి రథం మీద సాగనంపుతుంటే అశరీరవాణి దేవకి గర్భంలో పుట్టిన ఎనిమిదో కుమారుడు కంసుడిని సంహరిస్తాడు అని చెబుతుంది. కంసుడు దేవకిని, వసుదేవుడిని, అడ్డు వచ్చిన తన తండ్రి ఉగ్రసేన మహారాజును కూడా చెరసాలలో పెడతాడు. దేవకీ దేవి ఏడవ మారు గర్భం ధరించినప్పుడు విష్ణువు తన మాయ తో ఆమె గర్భాన్ని నందనవనంలో నందుడి భార్య రోహిణి గర్భంలో ప్రవేశ పెడతాడు. ఈ గర్భం వల్ల రోహిణికి బలరాముడు




నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

జన్మిస్తాడు. చెరసాలలో దేవకికి గర్భ స్రావం అయిందని అనుకొంటారు. కొన్ని రోజులకు దేవకీ దేవి ఎనిమిదో మారు గర్భం ధరిస్తుంది. లక్ష్మీనాథుడు దేవకి గర్భములో ఉండడం చూసి దేవతలు, యక్ష, కిన్నర,కింపురుషులు దేవకీ దేవి ఉన్న చెరసాలకు వచ్చి స్తుతిస్తారు.

దేవకి గర్భం నుండి శ్రావణ శుద్ధ అష్టమి తిథి నాడు విష్ణువు శ్రీకృష్ణుడై రోహిణీ నక్షత్ర యుక్తమైనప్పుడు జన్మిస్తాడు. కృష్ణుడు జన్మించాక వసుదేవుడు కృష్ణుడిని పొత్తిళ్ళలో పెట్టుకొని, చెరసాల బయట నిద్ర పోతూ ఉన్న కావలి వాళ్ళను తప్పించుకొని, యమునా నది వైపు బయలు దేరుతాడు. యమునా నది రెండుగా చీలి పోతుంది.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



నందనవనంలో తన స్నేహితుడైన నందుని ఇంటికి వెళ్ళి యశోద ప్రక్కన ఉన్న శిశువు ప్రదేశంలో శ్రీకృష్ణుడిని విడిచి ఆ శిశువును తీసుకొని తిరిగి చెరసాలకు వస్తాడు. చెరసాలకు చేరిన వెంటనే ఆ శిశువు ఏడుస్తుంది. కంసుడు ఆ శిశువును తీసుకొని చంపడానికి పైకి విసరగా ఆ శిశువు ఎనిమిది చేతులతో శంఖ చక్ర గదా



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్ ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును. యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

శారంగాలతో ఆకాశం లోకి లేచి పోయి తాను యోగ మాయనని కంసుడిని చంపేవాడు వేరే చోట పెరుగుతున్నాడని చెప్పి మాయం అవుతుంది. దేవకీవసుదేవులకు అష్టమ సంతానంగా కంసుని చెరలో జన్మించిన శ్రీకృష్ణుడు వ్రేపల్లె లోని యశోదా దేవి ఒడిని చేరి, అక్కడే పెరిగాడు.



మధురా నగరంలో కంసుని చెరసాలలో జన్మించిన కృష్ణుడు పుట్టగానే తన తండ్రి వసుదేవుని చే వ్రేపల్లె లోని నందుని ఇంట చేరి యశోదా



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడును స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

దేవి ముద్దు బిడ్డగా బాల్య జీవితము గడిపాడు. పాలు త్రాగే ప్రాయంలో తనను చంపటానికి కంసునిచే పంపబడిన పూతన ను, బుడిబుడి నడకల ప్రాయంలో శకటాసురాదులను సంహరించాడు. చిరు ప్రాయంలో యశోదకు తన నోటిలో అండ పిండ బ్రహ్మాండాదులను చూపి యశోదను ఆనందాశ్చర్యచకితురాలిని చేశాడు.





నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.


**దోగాడే వయసులో యశోదచే నడుముకి కట్టబడిన రోలుతో రెండు మద్ది చెట్లను కూల్చి మద్దిచెట్ల రూపంలో ఉన్న గంధర్వులకు శాపవిమోచనం గావించాడు.**





నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

అన్న బలరామునితో చేరి స్నేహితులతో గోపాలుడయ్యాడు. వేణుగానంలో అసాధారణ ప్రజ్ఞ చూపించి ఆబాలగోపాలాన్ని మంత్రముగ్ధులను గావించాడు. కాళిందీనదిలో ఉన్న కాళీయుడి తలపై నృత్యముచేసి "తాండవకృష్ణుడు" అయ్యాడు. కాళీయుని మద మణచి, కాళిందిని విడిచి దూరంగా పంపి వ్రేపల్లె వాసుల మన్ననలను పొందాడు.





నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ప్రళయకాలంలో గోవర్ధన గిరి ని తన చిటికెన వేలుతో ఎత్తి వ్రేపల్లె వాసులను ఆ గిరి కిందకు చేర్చి కాపాడి వ్రేపల్లె వాసుల మనసుల్లో భగవంతుడి స్థాయికి ఎదిగాడు. అల్లరి పనులతో అలరించి, ఆపత్కాలంలో ఆదుకుని, ధైర్యసాహసాల ప్రదర్శనతో వ్రేపల్లెను మురిపించాడు.





నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



కృష్ణుని చంపడానికి కంసుడు ఒక వ్యూహం పన్ని, ఉద్ధవుని దూతగా పంపి, కృష్ణ బలరాములను మధురకు రప్పించాడు. బలరామకృష్ణులు చాణూర ముష్టికులనే మల్లులను, తరువాత కంసుని వధించి తమ తాత ఉగ్రసేనుని చెర విడిపించి అతనిని రాజ్యాభిషిక్తుని గావించారు. చెరలోఉన్న తల్లి, తండ్రులను వారితో పాటుగా విడిపించి ద్వారకకు చేరుకున్నారు.



నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజు ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



దేవకీ వసుదేవుల కోరికపై విద్యాభ్యాసానికి సాందీపని ముని ఆశ్రమము చేరుకొని అక్కడ కుచేలుని చెలిమిని పొందారు. గురు దక్షిణగా అంతకుపూర్వమే మరణించిన గురు పుత్రుని బ్రతికించి తెచ్చి గురువుకి సమర్పించారు. విద్యా ధనంతో తన తల్లి తండ్రుల వద్దకు చేరుకున్నారు.

దేవకీ వసుదేవులు కృష్ణుని తల్లిదండ్రులు. అన్న బలరాముడు. చెల్లి సుభద్ర. కాని బాల్యంలో కృష్ణ బలరాములు యశోదా నందుల వద్ద వ్రేపల్లెలో పెరిగారు. కృష్ణుని తమ్ముడు సాత్యకి.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.